RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 85 | పేజీలు : 4 | శనివారం 26 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



పాకిస్థాన్ డ్రామా బట్టబయలు

సింధు జలాలపై వాస్తవాలు ఇవే!

నీటి సంక్షోభానికి భారతే కారణమంటూ పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలు

తమ దేశీయ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే పాక్ ప్రయత్నమని నిపుణుల విశ్లేషణ

ఒప్పందం ప్రకారం 80% నీరు పొందుతున్నా.. నీటి పేద దేశంగా ప్రచారం

పిక్సెల్స్ అయినా, పైపులైనా..
లక్ష్యం ఒక్కటే




- 'ది ప్రింట్' కథనంపై సీఎం చంద్రబాబు స్పందన
- ది ప్రింట్ వ్యవస్థాపకుడు శేఖర్ గుప్తా పోస్టుపై స్పందించిన చంద్రబాబు
- పిక్సెల్స్ నుంచి పైపుల వైపు తన పాలన పయనం సాగిందన్న సీఎం
- అభివృద్ధి ఫలాలు సామాన్యుడికి చేరాలన్నదే తన నమ్మకమని వెల్లడి
- సమస్యల పరిష్కారం, జీవనోపాధి కల్పనే ప్రధాన ఉద్దేశమని స్పష్టీకరణ
- దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న చివరి ఆయకట్టు రైతులకు నీరందించడమే లక్ష్యం

అమరావతి

ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ది ప్రింట్' వ్యవస్థాపకుడు శేఖర్ గుప్తా పెట్టిన ఓ సోషల్ మీడియా పోస్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. తన పాలనా విధానం, ప్రాధాన్యతలపై జరుగుతున్న విశ్లేషణపై ఆయన తన అభిప్రాయాలను స్పష్టంగా పంచుకున్నారు. 'పిక్సెల్స్ నుంచి పైపుల వైపు' సాగుతున్న తన ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరిస్తూ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే తన స్థిరమైన నమ్మకమని పునరుద్ఘాటించారు. 'ది ప్రింట్' మీడియాలో వచ్చిన ఒక కథనాన్ని శేఖర్ గుప్తా ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు తన 'సీఈఓ-సీఎం' ఇమేజ్‌ను మార్చుకుని, గ్రామీణ ప్రాంతాల్లో టీడీపీకి ఆదరణ పెంచుకునేందుకు 'పిక్సెల్స్' (టెక్నాలజీ) నుంచి 'పైపుల' (సాగునీటి) వైపు ఎలా పయనిస్తున్నారనే విశ్లేషణ ఆ కథనంలో ఉంది. ఈ పోస్టుపై స్పందించిన చంద్రబాబు, తన రాజకీయ ప్రస్థానం వెనుక ఉన్న మూల సిద్ధాంతాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్పందిస్తూ, "నా ప్రజా జీవితం ఒకే ఒక్క నమ్మకం చుట్టూ ముడిపడి ఉంది. అభివృద్ధి ఫలాలు కచ్చితంగా ప్రజల - మిగతా3లో

టూరిజంలో దూసుకెళుతున్న భారత్..

- ఏకంగా రూ. 2.76 లక్షల కోట్ల ఆదాయం
- భారత పర్యాటక రంగంలో భారీ వృద్ధి నమోదు
- 2025లో 428 కోట్లకు చేరిన దేశీయ పర్యాటకుల సంఖ్య
- విదేశీ పర్యాటకుల రాకతో రూ. 2.76 లక్షల కోట్ల ఆదాయం
- ఈ-వీసా, ఏఐ టెక్నాలజీతో డిజిటల్ టూరిజంకు పెద్దపీట
- దేశ జీడీపీలో 5.22% వాటాతో 8.46 కోట్ల ఉద్యోగాల కల్పన





కర్నూలులో ఏవియేషన్
అకాడమీ రావడం చరిత్రాత్మకం

- ఏవియేషన్ సెంటర్ ను ప్రారంభించిన ఓరియంట్ ఫ్లైట్స్ ఏవియేషన్ అకాడమీ
- పైలట్లకు డిమాండ్ విపరీతంగా పెరుగుతుందన్న మంత్రి
- ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేయబోతున్నట్టు బీసీ జనార్దన్ ప్రకటన

రూ.300 దర్శనం టికెట్లపై
ఆ ప్రచారం నమ్మొద్దు



భారీ డిమాండ్ వల్లే రూ.300 టికెట్ల బుకింగ్‌లో పోటీ అన్న టీటీడీ

ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ పటిష్ఠంగా పనిచేస్తోందని వెల్లడి

అందుబాటులో ఉన్న కోటా కన్నా 9 రెట్లు అధికంగా టికెట్లకు డిమాండ్ అని వివరణ


సోషల్ మీడియాలో అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి

అమరావతి

శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల ఆన్‌లైన్ బుకింగ్‌పై భక్తుల నుంచి వస్తున్న సందేహాలు, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శనివారం సుదీర్ఘ వివరణ ఇచ్చింది. ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ సాంకేతికంగా అత్యంత పటిష్ఠంగా ఉందని, అయితే అందుబాటులో ఉన్న టికెట్ల కోటాకు మించి దాదాపు 9 రెట్లు అధికంగా డిమాండ్ ఉండటమే సమస్యకు ప్రధాన కారణమని స్పష్టం చేసింది. క్షణాల్లో టికెట్లు అయిపోవడాన్ని వ్యవస్థ వైఫల్యంగా భావించవద్దని భక్తులకు విజ్ఞప్తి చేసింది. - మిగతా3లో

'పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు'..

- బంగారం కొనుగోళ్లు తగ్గించాలని భారతీయులకు ప్రధాని మోదీ మరోసారి పిలుపు
- విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసేందుకే ఈ విజ్ఞప్తి
- పండగల సీజన్‌లో ఈ పిలుపునకు స్పందనపై ఉత్కంఠ
- వినాయక చవితికి 15 శాతం మేర తగ్గిన బంగారం అమ్మకాలు
- పెట్టుబడికి భౌతిక బంగారం కన్నా ఈటీఎఫ్‌లు మేలంటున్న నిపుణులు



కాళేశ్వరం బ్యారేజీల
పునరుద్ధరణకు రంగం సిద్ధం



- నవంబర్ రెండో వారం నుంచి పనులు ప్రారంభం
- 2027 వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని లక్ష్యం
- అక్టోబర్ 5న సీడబ్ల్యూసీకి డిజైన్లు సమర్పించనున్న అధికారులు
- భద్రత, నాణ్యతలో రాజీ లేదన్న మంత్రి ఉత్తమ్

ఏపీ, కర్ణాటక పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారు



- విద్యుత్ రంగాన్ని రేవంత్ ప్రభుత్వం నాశనం చేసిందన్న జగదీశ్ రెడ్డి
- వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారని విమర్శ
- విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని డిమాండ్

హైదరాబాద్ ఫ్యూచర్ సిటీకి
కొత్త రూట్

- భారీ వాహనాలకు ప్రత్యేక రహదారి
- హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ చుట్టూ పారిశ్రామిక కనెక్టివిటీని మెరుగుపరచడానికి తక్కెళ్లపల్లి నుండి 8 కి.మీ కొత్త రహదారి
- రెండు వరుసల మార్గం భారీ వాహనాల రద్దీని తగ్గించి, పారిశ్రామిక కార్యకలాపాలకు కీలకమైన లాజిస్టిక్స్‌ను అందిస్తుంది
- భవిష్యత్తులో ఈ రోడ్డు రతన్ టాటా రేడియల్ రోడ్డుకు అనుసంధానం కానుంది
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుంది.
- హైదరాబాద్ ఫ్యూచర్ సిటీకి కొత్త రూట్.. భారీ వాహనాలకు ప్రత్యేక రహదారి



హైదరాబాద్

హైదరాబాద్ శివార్లలో రూపుదిద్దుకుంటున్న భారత్ ఫ్యూచర్ సిటీ చుట్టూ రహదారి కనెక్టివిటీ మరింత విస్తరించనుంది. ఇప్పటికే ఫ్యూచర్ సిటీకి చేరుకునేందుకు ఉన్న ప్రధాన మార్గానికి తోడుగా మరో కొత్త రహదారి అందుబాటులోకి రానుంది. పరిశ్రమల రాకతో భవిష్యత్తులో పెరగనున్న భారీ వాహనాల రాకపోకలను దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త రహదారిని అభివృద్ధి చేస్తున్నారు. హైదరాబాద్--నాగార్జునసాగర్ హైవే మార్గంలోని తక్కెళ్లపల్లి నుంచి కుర్మిద్ద, తాటిపర్తి మీదుగా ఈ రహదారిని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సింగిల్ రోడ్డును రెండు వరుసల రహదారిగా అభివృద్ధి చేస్తున్నారు. సుమారు 8 కిలోమీటర్ల పొడవున రూ.30 కోట్ల అంచనా వ్యయంతో పనులు కొనసాగుతున్నాయి. ఫ్యూచర్ సిటీ చుట్టుపక్కల పారిశ్రామిక కార్యకలాపాలు వేగం పుంజుకుంటున్నాయి. తక్కెళ్లపల్లి వైపు ఇప్పటికే పలు బహుళ జాతి సంస్థలకు భూములు కేటాయించారు. - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం

శనివారం 26 సెప్టెంబర్ 2026

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

శాంతిభద్రతల పరిరక్షణలో.....
పోలీసుల పాత్ర కీలకం..!!



...రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

....ప్రజల సమస్యలపై పోలీసులు చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, వ్యవహరించాలి.

అనంత పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో....పాసింగ్ అవుట్ పెరేడ్.

....జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం..!!





.....పుట్టపర్తిలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం

.....రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాలతో నిర్వహణ.

.....జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు విస్తృత వైద్య సేవలు

.....అగ్రగామి ఆసుపత్రుల నిపుణులైన వైద్యులచే ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ.

..... పాల్గొన్న....మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.







డిజిటల్ విధానంలో....కదిరిలో కొత్త కోర్టు.

.....కదిరిలో నూతన న్యాయస్థానాల డిజిటల్ ప్రారంభోత్సవం

....హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లిపా గిల్ చేతుల మీదుగా ప్రారంభం.

.... పాల్గొన్న....జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్.



కదిరి, సెప్టెంబర్ 26: సీమ వార్త సాయంత్రం.

కదిరిలో నూతనంగా ఏర్పాటు చేసిన ×× ఉ ××× అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయస్థానాల డిజిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ డిజిటల్ విధానంలో నూతన న్యాయస్థానాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, అనంతపురము జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ బి.ఎస్. భానుమతి, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె. సురేష్ రెడ్డి,జస్టిస్ చల్లా గునరంజన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ హాజరై నూతన న్యాయస్థానాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైకోర్టు న్యాయమూర్తులకు నిమ్మలకుంట ప్రసిద్ధ తోలుబొమ్మలాట కళారూపాలతో రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. నిమ్మలకుంట తోలుబొమ్మలాట కళ శ్రీ సత్యసాయి జిల్లా సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కదిరిలో అదనపు న్యాయస్థానాల ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు మరింత - మిగతా3లో

పోటీ కీ వెనకడుగు వద్దు..... బలమున్న చోట బలపడదాం..!!

.....స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ వ్యూహరచన

.....కూటమి పార్టీలతో సమన్వయం.. బలమైన అభ్యర్థుల ఎంపికపై కీలక చర్చ

.....కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశంలో....యస్. విష్ణువర్ధన్ రెడ్డి



కదిరి: సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ నాయకులు, బీజేపీ ఆల్ సెల్ జాతీయ కో-కోఆర్డినేటర్ యస్. విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, క్షేత్రస్థాయిలో పార్టీ బలాబలాలు, నాయకుల అభిప్రాయాలు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రతి గ్రామం, మండలంలో పార్టీకి అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ రూపొందించడంపై నేతలు దృష్టి సారించారు. కూటమి పార్టీలతో సమన్వయంతో ఎన్నికలను ఎదుర్కొనే అంశం సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చింది. స్థానిక పరిస్థితులు, సామాజిక సమీకరణాలు, పార్టీ బలాన్ని పరిగణనలోకి తీసుకుని పోటీ చేసే స్థానాలపై ప్రణాళిక రూపొందించాలని నాయకులు అభిప్రాయపడ్డారు.అదేవిధంగా ప్రజల్లో మంచి పేరు, పార్టీ పట్ల నిబద్ధత, క్షేత్రస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం
శనివారం 26
సెప్టెంబర్ 2026

శాంతిభద్రతల పరిరక్షణలో.....పోలీసుల పాత్ర కీలకం..!!





అనంతపురం, సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం.

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన పాసింగ్ అవుట్ పెరేడ్" బ్యాచ్ 2025–26 కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... పోలీస్ బాధ్యతలు చేపట్టే అభ్యర్థులు ఇప్పటివరకు విద్యావంతులుగా ఉండి నేటి నుంచి పోలీస్ సేవల్లోకి రావడం అభినందనీయమన్నారు. ఖాళీ యూనిఫార్మ్ అధికారంతో పాటు బాధ్యతను ఇచ్చిందని శిక్షణార్థులందరూ తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు.

పోలీసు బాస్ ఎవరు అంటే రోడ్డు మీద విధులు నిర్వహించే పోలీసు అని ప్రతిసారి గర్వంగా చెబుతుంటానన్నారు.

రోడ్డు మీద కనిపించే ప్రభుత్వ ప్రతినిధులు మీరేనని

మీ ప్రవర్తన ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. అన్ని ఉద్యోగాలకు వేళలు ఉంటాయని పోలీసులకు నిరంతరం బాధ్యత మాత్రమే ఉంటుందన్నారు.

ప్రమాదాలకు ఎదురు వెళ్లి విధులు నిర్వహించేవారు పోలీసులు...పోలీసులు రక్షణ కల్పిస్తూ కాపలా కాస్తున్నారు కాబట్టే మనం పండుగలు చేసుకుంటూ హాయిగా నిద్రపోతున్నామన్నారు. ఎంతోమంది పోలీసులు త్యాగాలు చేయడం వల్ల నేడు సమాజం ప్రశాంతంగా ఉందన్నారు.

పోలీసులను చూసి రౌడీలు భయపడాలని ప్రజలు ప్రతి యూనిఫార్మ్ వెనుక ఓ మంచి పోలీసు ఉన్నాడన్నది గుర్తించే విధంగా పోలీసులు సమాజానికి బాధ్యతగా సేవ చేయాలన్నారు.

ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ పెరిగిపోతుందని ప్రతి ఒక్కరు టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని నేరస్తులు మిమ్మల్ని చూసి భయపడేలా పనిచేయాలన్నారు.

పోలీస్ లు నిరంతరం అప్డేట్ అవుతూ మానవత్వంతో బాధ్యతతో పనిచేసి మిమ్మల్ని ఈ స్థాయికి తీసుకురావడానికి కష్టపడిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. యూనిఫార్మ్ ఓ నమ్మకం, బాధ్యత ను కల్పిస్తుంది బాధితులకు నమ్మకం కల్పించే విధంగా మన ప్రాంతానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

రాష్ట్రంలో అతి పెద్ద బ్యాచ్ అనంతపురం నుంచి పాసింగ్ ఔట్ జరగడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మీరు ఇకనుంచి తమదైన శైలిలో విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలు పొందాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ....

తొమ్మిది నెలల పాటు శిక్షణను పూర్తి చేసుకుని విధుల్లోకి ప్రవేశిస్తున్న పోలీసులకు అభినందనలు తెలిపారు. నేటి నుంచి శిక్షణార్థులకు బాధ్యతలు ఉంటాయని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలన్నారు. పోలీసులుగా ఎంపికైన వారందరూ క్రమశిక్షణతో ఉన్నతాధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ మీకు మీ కుటుంబానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రజలు పోలీసుల నుంచి న్యాయం, భద్రత, మంచి సేవలను ఆశిస్తారని వారి ఆశయాలకు అనుగుణంగా మీరు పని చేయాలన్నారు. సమాజంలో జరుగుతున్న అన్ని వర్గాల ప్రజల సమస్యలపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు న్యాయం అందించే విధంగా విధులు నిర్వహించాలని, పోలీస్ వ్యవస్థపై ప్రజలకు ఉన్న అంచనాలను దృష్టిలో ఉంచుకుని అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఇండోర్, అవుట్ డోర్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు మొమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్ ,పిటిసి ప్రిన్సిపల్ సుప్రజ, ట్రైనింగ్ ఆర్ఐలు, ట్రైనింగ్ ఆర్ఎస్ఐలు, ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, వీఐపీలు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది, శిక్షణార్థుల కుటుంబ సభ్యులు, అసోసియేషన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పోటీ కీ వెనకడుగు వద్దు.....
బలమున్న చోట బలపడదాం..!!



-మొదటిపేజీ తరువాయి

ఉన్న సమర్థులైన అభ్యర్థులను గుర్తించి ఎంపిక చేయాలని నిర్ణయించారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ శ్రేణుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా యస్. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి అత్యంత కీలకమని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమర్థవంతమైన ఎన్నికల వ్యూహాన్ని అమలు చేయాలని అన్నారు.కదిరి నియోజకవర్గంలో బీజేపీకి బలమైన రాజకీయ పునాది నిర్మించడంతో పాటు, రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉత్తమ రెడ్డి, సుదర్శన్, పి.టి. ఆంజనేయులు, వెంకటేష్, జిల్లా మీడియా ఇన్చార్జ్ డీ.ఎల్. ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు కేతే గిరిజమ్మ, మేకల నాగార్జున, ప్రతాప్, మైనారిటీ నాయకులు ఇంతియాజ్ ,షేక్ మైనుద్దీన్, బెల్లాల్, ఉత్తమ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షులు షేక్ బాబ్జాన్, ఎర్రంశెట్టి రమేష్ బాబు, వేమ నారాయణ, బాబు రెడ్డి, నందిశెట్టి బాబు ,రవిచంద్ర నాయుడు ,రంగారెడ్డి, ఓబుల్ రెడ్డి ,మంజునాథ్ రెడ్డి ,శివ ప్రసాద్ రెడ్డి, నాగేశ్వరి, నాగవర్ధన్ రెడ్డి, జనార్ధన్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డిజిటల్ విధానంలో....
కదిరిలో కొత్త కోర్టు.



-మొదటిపేజీ తరువాయి

సులభంగా, వేగంగా అందుబాటులోకి రానున్నాయి. నూతన న్యాయస్థానాల ద్వారా కేసుల పరిష్కార ప్రక్రియకు మరింత సౌలభ్యం కలగనుంది.ఈ కార్యక్రమంలో అనంతపురము జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావు, కదిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. లోకేశ్వర రెడ్డి, న్యాయవాదులు, న్యాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే చిన్నారుల ఎదుగుదల.

.....మల్లెల, కంగారెడ్డిపల్లి గ్రామాల్లో ఘనంగా పోషణ మాసోత్సవం,అంగన్వాడీ ఉత్సవం.

సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు. పాల్గొన్న టిడిపి నాయకులు.





గోరంట్ల సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండల పరిధిలోని మల్లెల, కంగారెడ్డిపల్లి గ్రామాల్లో ఈరోజు పోషణ మాసోత్సవం మరియు అంగన్వాడీ ఉత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి పాల్గొని మహిళలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఐసీడీఎస్ సేవలు, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం గురించి వివరంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ, చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. గర్భిణులు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఆకుకూరలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు, తాజా పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. రక్తహీనత నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నారుల ఎదుగుదలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు.అలాగే ఐసీడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలైన అనుబంధ పోషకాహారం, ప్రీ–స్కూల్ విద్య, ఆరోగ్య పరీక్షలు, పోషణ మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రాలను చిన్నారుల అభివృద్ధికి తొలి మెట్టుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.

అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం

అంగన్వాడీ ఉత్సవంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవ 25 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా బీజేపీ నాయకుల సహకారంతో, స్థానిక నాయకుల సమక్షంలో అంగన్వాడీ సిబ్బంది కవిత, కోమల, శ్రీకన్య, నిర్మల, లలిత, కవిత, రేణుకతో పాటు ఆశా కార్యకర్తలు భారతి, అరుణలను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధి కోసం గ్రామస్థాయిలో అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గోవిందరెడ్డి, వేణుగోపాల్, చంద్రశేఖర్, నరేంద్ర, వెంకటరంగారెడ్డి, వెంకటాచారి, వెంకటరంగప్ప, నారాయణస్వామి, రంగనాథం, హరి, ఉపాధ్యాయులు శివ కుమారి ,రమేష్, హారున్ భాష ూచీవీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో పోషకాహారంపై అవగాహన పెంపొందించడం, అంగన్వాడీ కేంద్రాల సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, మహిళలు మరియు చిన్నారుల ఆరోగ్యాభివృద్ధికి సమష్టిగా కృషి చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు.


41 మందికి అంగన్వాడీ సహాయకుల నియామక పత్రాల అందజేత

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి




మడకశిర సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం 41 మందికి అంగన్వాడీ సహాయక నియామక పత్రాలను పంపిణీ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ బోర్డు సభ్యులు, స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా విచ్చేసి అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గురుమూర్తి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, కన్వీనర్లు కళ్ళు మరి నాగరాజు, ఈరన్న, తిప్పే స్వామి, లక్ష్మీ నరసప్ప, నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కుమారస్వామి, గణేష్, మర్దన కొండప్ప, నరేష్ కన్నా,వివిధ మండలాల జడ్పిటిసిలు కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, కూటమి కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి



టి. సుండుపల్లి సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం. మండల పరిధిలోని చెన్నం శెట్టిపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సూచించారు. పరిశుభ్రత, ఆహార నియమాలు పాటించడంతో పాటు వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో వేయించాలని తెలిపారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి కమ్యూనిటీ భాగస్వామ్యం అవసరమన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఏఎల్పీహెచ్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బుక్కే జయమ్మకు పార్థివదేహానికి నివాళి



టి. సుండుపల్లి, సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం. మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లి గ్రామ పంచాయతీ చిన్నబిడికి చెందిన బుక్కే లక్ష్మణ నాయక్ సతీమణి బుక్కే జయమ్మ అకాల మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, సుధీర్ నాయుడు, జయరాం నాయక్, రెడ్డి నాయక్, బిలు నాయక్, ఆనంద నాయక్, తిమ్మసముద్రం గ్రామ అధ్యక్షుడు శివరామకృష్ణయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం..!!

పుట్టపర్తి,సెప్టెంబర్,26: సీమ వార్త సాయంత్రం. : నిరంతరం సమాజ హితం కోసం శ్రమిస్తూ, బిజీ జీవనశైలి కారణంగా స్వంత ఆరోగ్యాన్ని పక్కనపెట్టే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పుట్టపర్తిలోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. శనివారం ఉదయం గణేష్ సర్కిల్ లోని సాయి ఆరామం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గౌరవనీయులు సత్యకుమార్ యాదవ్ మరియు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గౌరవనీయులు శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ వైద్య శిబిరంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యులు మొత్తం 456 మంది పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందారు.


అగ్రగామి వైద్య సంస్థల భాగస్వామ్యం

ఈ మెగా వైద్య శిబిరంలో దేశంలోనే పేరుగాంచిన ప్రముఖ వైద్య సంస్థల నుంచి నిపుణులైన వైద్య బృందాలు పాల్గొని జర్నలిస్టులకు సేవలు అందించాయి.వైదేహి హాస్పిటల్ (బెంగళూరు),స్విమ్స్ – తిరుపతి),బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రజ్ఞా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) స్టేట్ అసోసియేషన్ మరియు అప్నా డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్యులు,సమగ్ర వైద్య పరీక్షలు -- గణాంకాలు వివిధ విభాగాలకు చెందిన సూపర్ స్పెషాలిటీ, స్పెషాలిటీ వైద్య నిపుణులు రోగులను క్షుణ్ణంగా పరిశీలించి ఉచితంగా మందులు, అవసరమైన వారికి తదుపరి చికిత్సపై తగిన సలహాలు అందించారు.

శిబిరంలో నిర్వహించిన ముఖ్యమైన పరీక్షల వివరాలు...

జనరల్ మెడిసిన్ 106,ల్యాబ్ పరీక్షలు 128,క్యాన్సర్ స్క్రీనింగ్ 110, ఈక్యూజీ 78,కంటి పరీక్షలు 98,జనరల్ సర్జరీ 88,2ణ ఎకో 56, అస్థిపంజర/ఎముకల వైద్యం 56,చర్మ వ్యాధుల వైద్యం 54,దంత వైద్యం 45,నరాల వైద్యం34,శ్వాసకోశ వైద్యం 32,క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ప్రస్తుత కాలంలో ప్రాణాంతకంగా మారుతున్న క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఈ శిబిరంలో ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ప్రజ్ఞా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ మరియు బసవతారకం ఆసుపత్రి నిపుణులు మొత్తం 110 మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, వ్యాధి నివారణ మరియు ముందస్తు జాగ్రత్తలపై మార్గదర్శకాలను అందించారు. అహర్నిశలూ వార్తల సేకరణలో నిమగ్నమయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, ప్రభుత్వం అందించే ఇటువంటి ఉచిత వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకుని నిరోగిగా జీవించాలని అధికారులు మరియు వైద్య నిపుణులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,డిఎంఅండహెచ్ఓ ఫైరోజా బేగం,డిసిహెచ్ఎస్ కాంతి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,వైద్యులు,వైద్య ఆరోగ్య సిబ్బంది తధితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి సాయమే సబ్సిడీ.



గోరంట్ల సెప్టెంబర్ 26 సిమ వార్త సాయంత్రం. మండలంలోని గడ్డం తండాలో వ్యవసాయ శాఖ అధికారులు మరియు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ రూపంలో అందిస్తున్న ఉలవలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 80% సబ్సిడీ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉలవలను గడ్డం తండా గ్రామ పంచాయతీలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధికి ఎంతగానో అండగా నిలుస్తుందని ఇందులో భాగంగానే రైతులకు సబ్సిడీ రూపంలో ఉలవలు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో షణ్ముఖ నాయక్, లక్ష్మీ రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
శనివారం 26 సెప్టెంబర్ 2026

పట్టాదారులకు ముందస్తు నోటీసులు ఇచ్చి రీ-సర్వే చేయండి - ఆర్డీవో ఆనంద్ కుమార్





రొద్దం, సెప్టెంబర్ 26 (సీమవార్త సాయంకాలం): మండలంలోని చోలేమర్రి గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ఫేజ్-5 గ్రౌండ్ ట్రూతింగ్ పనులను శనివారం పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి టి. ఆనంద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రైతులతో మాట్లాడి వారి వద్ద ఉన్న భూ రికార్డులు, పట్టాదారు పాస్ బుక్ లను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న భూ కొలతలు ఆన్ లైన్ రికార్డులతో సరిపోతున్నాయా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. గ్రౌండ్ ట్రూతింగ్ నిర్వహించాల్సిన సర్వే నంబర్లకు సంబంధించి సంబంధిత పట్టాదారులకు ముందస్తుగా సమాచారం అందించి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఉదయ్ శంకర్ రాజు, మండల సర్వేయర్, వీఆర్వో వైకుంఠప్ప, గ్రామ సర్వేయర్లు, సంబంధిత పట్టాదార్ రైతులు పాల్గొన్నారు.

తాడిపత్రిలో ఎన్నికల కోడ్ కు ముందే కసరత్తు - పోలింగ్ స్టేషన్లపై సమావేశం

ముసాయిదా పోలింగ్ స్టేషన్లపై సూచనలు ఇవ్వండి – రాజకీయ పార్టీలకు అధికారుల సూచన



తాడిపత్రి, సెప్టెంబర్ 26 సాయంత్రం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తాడిపత్రి మున్సిపాలిటీలోని 48 వార్డులకు ప్రతిపాదించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై శుక్రవారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని వి.సి. హాల్ లో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, తహసీల్దార్ రవిచంద్ర,టౌన్ సీఐ ఆరోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాను అధికారులు పార్టీల ప్రతినిధులకు వివరించి, వాటిపై ఏవైనా సూచనలు, అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ “పోలింగ్ స్టేషన్ల ఏర్పాటులో పారదర్శకత కోసమే ఈ సమావేశం. ప్రజలకు ఇబ్బంది లేకుండా, అందరికీ అందుబాటులో ఉండేలా పోలింగ్ కేంద్రాలను ఖరారు చేస్తాం” అని తెలిపారు. అనంతరం పార్టీల ప్రతినిధుల హాజరుతో పాటు వారు తెలిపిన సూచనలు, అభ్యంతరాలను రికార్డులో నమోదు చేశారు. వీటిని పరిశీలించిన తర్వాత తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారికి పంపనున్నట్లు అధికారులు తెలిపారు.

మున్సిపాలిటీలో రిజర్వేషన్ల ఖరారుకు కసరత్తు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్ల గుర్తింపు – ప్రజల పరిశీలనకు జాబితాలు

నోటీసు బోర్డుల్లో ఫామ్-1 ప్రదర్శన



తాడిపత్రి, సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం: ప్రభుత్వ ఆదేశాల మేరకు తాడిపత్రి మున్సిపాలిటీలోని 48 వార్డుల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ ప్రారంభమైంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక పరిపాలన శాఖ వారి జి.ఓ.ఆర్.టి.నెం. 1165 మరియు కమీషనర్ ఉ డైరెక్టర్, పురపాలక పరిపాలన శాఖ వారి సర్కులర్ మేరకు బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి ఎస్.సి, ఎస్.టి, బి.సి మరియు మహిళా ఓటర్లను గుర్తించారు. ఈ వివరాలతో రూపొందించిన ఫామ్-1 జాబితాను శనివారం ప్రజల పరిశీలనార్థం కింది ప్రదేశాలలో ప్రదర్శించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయం, అన్ని వార్డు సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయం నోటిస్ బోర్డ్ లో ఉంచారు. ఈ జాబితాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది రిజర్వేషన్ జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ద్వారా ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు.

సెమీకండక్టర్ బలోపేతంపై.... బెస్ట్ యూనివర్సిటీ ఒప్పందం.



గోరంట్ల. సెప్టెంబర్ 26, సీమ వార్త సాయంత్రం. ఆంధ్రప్రదేశ్‌లోని భారతీయ ఇంజనీరింగ్, సైన్స్ మరియు టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ (బెస్ట్ఐయూ), సెమీకండక్టర్ డిజైన్, పరిశోధన, ఆవిష్కరణ మరియు ఇంక్యుబేషన్ కార్యకలాపాలలో సహకారాన్ని ప్రోత్సహించడానికి ఒడిశాలోని భువనేశ్వర్‌కు చెందిన వీఎల్ఎస్ఐప్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వీఎల్ఎస్ఐప్రో టెక్నాలజీస్, అప్రాక్సిమేట్ కంప్యూటింగ్ అప్లికేషన్ల కోసం సెమీకండక్టర్ సిస్టమ్ డిజైన్‌లో నిమగ్నమై ఉంది. దీనికి డిజిటల్ మరియు అనలాగ్ ప్రోటోటైపింగ్, ఇమేజ్ ప్రాసెసింగ్ మరియు ఏఐ/ఎంఎల్ అప్లికేషన్లలో నైపుణ్యం ఉంది. బెస్ట్ఐయూ అనేది బహుళ-విషయాల విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణల ద్వారా పరిశ్రమకు సిద్ధంగా ఉన్న నిపుణులను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్న ఒక ఆవిష్కరణ-కేంద్రీకృత సంస్థ.ఈ సహకారం ద్వారా ఏఐ/ఎంఎల్, వీఎల్ఎస్ఐ మరియు సెమీకండక్టర్ తయారీ రంగాలలో ఆవిష్కరణ మరియు ఇంక్యుబేషన్ కార్యకలాపాలు, వర్క్‌షాప్‌లు, టెక్నికల్ సెమినార్లు, శిక్షణా కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్‌లు, అతిథి ఉపన్యాసాలు, వ్యవస్థాపకత అభివృద్ధి, ఆవిష్కరణల ప్రదర్శనలు మరియు టెక్నాలజీ షోకేస్‌లు, అలాగే ప్లేస్‌మెంట్‌లు కూడా నిర్వహించబడతాయి. పరస్పర అంగీకారం మరియు వర్తించే గోప్యతా ఏర్పాట్లకు లోబడి, ఈ రెండు సంస్థలు సంయుక్త కార్యక్రమాలు, నిధులు సమకూర్చిన మరియు అంతర్గత ప్రాజెక్టుల అమలు, మరియు సహకార ప్రాజెక్టుల కోసం సౌకర్యాలు మరియు నైపుణ్యాన్ని పంచుకోవడం వంటి అంశాలను కూడా అన్వేషిస్తాయి.ఈ చొరవను చైర్మన్ శ్రీ భరత్ లాల్ మీనా ప్రశంసించారు మరియు ఇటువంటి వ్యూహాత్మక పారిశ్రామిక సహకారాలు, వర్ధమాన సాంకేతికతలు, పరిశోధన, ఆవిష్కరణ మరియు పరిశ్రమ ఆధారిత నైపుణ్యాభివృద్ధిపై బెస్ట్ఐయూ దృష్టిని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఛాన్సలర్ డాక్టర్ రూపా వాసుదేవన్ కూడా ఈ సహకారాన్ని ప్రశంసించారు మరియు ఈ అవగాహన ఒప్పందం సెమీకండక్టర్ టెక్నాలజీ, పరిశోధన, ఇంటర్న్‌షిప్‌లు మరియు ఆవిష్కరణ రంగాలలో విద్యార్థులు మరియు అధ్యాపకులకు విలువైన అవకాశాలను సృష్టిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బెస్ట్ఐయూ వైస్-ఛాన్సలర్ డాక్టర్ కె. నాగజ్యోతి మాట్లాడుతూ, సెమీకండక్టర్ల వంటి వర్ధమాన సాంకేతికతలలో పరిశ్రమ-విద్యాసంస్థల భాగస్వామ్యాలను బలోపేతం చేయవలసిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆలోచనలను ప్రోటోటైప్‌లుగా మార్చి స్టార్టప్‌లను ప్రారంభించడానికి మరియు పారిశ్రామికవేత్తలుగా మారడానికి అవసరమైన పరిశోధన, ఆవిష్కరణ మరియు నైపుణ్యాభివృద్ధికి ఈ సహకారం దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.డాక్టర్ ముఖేష్ కుమార్ శుక్లా, వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్, వీఎల్ఎస్ఐప్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్. సెమీకండక్టర్ రంగంలో పరిశ్రమల ఆధారిత సామర్థ్యాలను అభివృద్ధి చేయడం, అలాగే సహకార పరిశోధన, సాంకేతిక అభివృద్ధి మరియు ఆవిష్కరణలకు అవకాశాలను కల్పించడం యొక్క ప్రాముఖ్యతను లిమిటెడ్ నొక్కి చెప్పింది. బెస్ట్ఐయూ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ, “ఈ అవగాహన ఒప్పందం బెస్ట్ఐయూ విద్యార్థులకు ఏఐ/ఎంఎల్, వీఎల్ఎస్ఐ మరియు సెమీకండక్టర్ టెక్నాలజీల రంగాలలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి విలువైన అవకాశాలను దొరుకుతాయన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ఐసిడిఎస్ వ్యవస్థ

అంగన్వాడి కేంద్రంలో కూరగాయలు, ఆకుకూరల ప్రదర్శన



ఓబులదేవరచెరువు (సెప్టెంబర్26)సీమవార్త సాయంకాలం: గర్భవతులు,బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడి వ్యవస్థ పని చేస్తోందని అంగన్వాడి వర్కర్ రహమతున్నిసా పేర్కొన్నారు. మండలంలోని కొండకుమర్ల అంగన్వాడి రెండవ సెంటర్లో శనివారం అంగన్వాడి 9మాసోస్తవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు.పాలు, గుడ్లు,కూరగాయలు, ఆకుకూరలను ఉంచి లబ్ధిదారులకు వాటిపై అవగాహన కల్పించారు.ప్రస్తుతం బజారులోని దుకాణాల్లో అందుబాటులో ఉన్న జంక్ ఫుడ్,కేకులు ఇతర తినుబండారాల ద్వారా పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని వాటిని చిన్నారులకు దూరంగా ఉంచాలని లబ్ధిదారులు, తల్లిదండ్రులకు అంగన్వాడి వర్కర్లు సూచించారు.అలాగే ఆకుకూరలు, కూరగాయలు,పాలు, గుడ్లతో పాటు అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాలు తింటే వాటి వల్ల కలిగే లాభాలను,ఆరోగ్యం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు రహమతున్నిసా, భారతి,రత్నమ్మ, సుజాత అంగన్వాడి ఆయాలు సరస్వతి, సులోచన తోపాటు చిన్నారులు, తల్లిదండ్రులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సత్యకుమార్ ను కలిసిన కాపు రామచంద్రారెడ్డి

అనంతపురంలో మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో భేటీఐన....జిల్లా, నియోజకవర్గ బీజేపీ నేతలు



డి హిరేహాల్ సెప్టెంబర్ 26 సీమవార్త సాయంత్రం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్‌ను అనంతపురం నగరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు, రాయదుర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ కాపు రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ భేటీలో అనంతపురం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బోయ వన్నూరుస్వామి, మాజీ అనంతపురం జిల్లా డీసీఎంఎస్ అధ్యక్షులు, ఓబులాపురం మాజీ సర్పంచ్ బోయ మల్లికార్జున, రాయదుర్గం మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు డిష్ గోవింద్, షబ్బీర్, వన్నూరప్ప, ఏటూరి మహేష్, మాజీ బీజేపీ జిల్లా కార్యదర్శి జీవీ నాయుడు నాని, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు చేయూత

లబ్ధిదారులకు రూ.2.50 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



తాడిపత్రి, సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం :లి తాడిపత్రి పట్టణంలో నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చర్యలు చేపట్టారు. శనివారం తాడిపత్రి పట్టణంలోని ఓం శాంతి నగర్ నందు జరిగిన కార్యక్రమంలో సొంత స్థలం కలిగి ఇల్లు నిర్మించుకోవాలనుకునే లబ్ధిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పియంఏవై 2.0 పేదలందరికీ ఇళ్లు పథకం కింద రూ.2.50 లక్షల విలువైన గృహ రుణ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “తాడిపత్రి నియోజకవర్గంలో ఇల్లు లేని పేద కుటుంబం ఉండకూడదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టించే బాధ్యత నాది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అందరికీ ఇళ్లు అందిస్తాం” అని హామీ ఇచ్చారు. రుణ మంజూరు పత్రాలు అందుకోవడంతో తమ చిరకాల సొంతింటి కల నెరవేరబోతుందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, వార్డు సచివాలయ సిబ్బంది మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పదవ విద్యార్థులకు....మిషన్ మార్చ్ ప్రోగ్రామ్

పరిశీలించిన జిల్లా పరీక్షల విభాగం అధికారి లాజర్



గోరంట్ల సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాలసముద్రం పాఠశాలను జిల్లా పరీక్షల విభాగం అధికారి శ్రీ లాజర్ గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న మిషన్ మార్చ్ కార్యక్రమం పనితీరును పరిశీలించారు. విద్యార్థులతో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు అడిగి, వారి అభ్యసన స్థాయిని మరియు ప్రతిస్పందనను పరిశీలించారు. విద్యార్థుల స్పందనపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే కష్టపడి చదివి, గత సంవత్సరం ఫలితాల కంటే ఈ సంవత్సరం మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించేలా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, విద్యార్థుల విద్యా ప్రగతి మరియు ఉత్తమ ఫలితాల సాధనపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు.అలాగే పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ చదువును మధ్యలో నిలిపివేసిన అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా అడ్మిషన్లు ప్రారంభ మయ్యాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881